క్లుప్తంగా

పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చుంచుపల్లి: ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా బీజేపీ కార్యాలయంలో 'పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ మంత్రివర్గంలో బీసీలకు గుర్తింపు లేకుండా చేశారని ఆరోపించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, జాతీయ ఓబీసీ మీడియా కో–ఆర్డినేటర్ రంగా కిరణ్, నరేంద్రబాబు, కృష్ణారావు, రవీందర్, మాధవ్, రాహుల్, కృష్ణ, కేశవ్,రవి గౌడ్, బైరి నిర్మలాదేవి, రమాదేవి, సుజాత, ప్రదీప్, హరిహరన్ పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

ఇల్లెందు: పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని, ఈనెల 30 లోపు ఇంటి, నల్లా పన్ను చెల్లిస్తే 5శాతం రాయితీ కల్పించిందని మున్సిపల్ కమిషనర్ అంకుషావళీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీ పొందాలనుకునే వారు సకాలంలో పన్నులు చెల్లించి లబ్ధిపొందాలని పేర్కొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల గ్రామంలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ బానోత్ రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు పొన్నెకంటి సతీష్ కుమార్‌లు భూమి పూజ నిర్వహించి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చీమలపాటి భిక్షం, ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, ఉపసర్పంచ్ చీమలపాటి కొండయ్య, పంచాయతీ సెక్రటరీ నానిబాబు, పాతర్లపాటి వెంకయ్య, ఉడతా వెంకటేశ్వర్లు, చెరుకుమళ్ల నవీన్, చారుగుండ్ల జగన్నాథం, కోటేశ్వరరావు, కృష్ణారావు, కుక్కల ప్రసాద్, గోపయ్య, అప్పారావు, కరుణాకర్ పాల్గొన్నారు.

జామెట్రీ బాక్సుల వితరణ

పాల్వంచరూరల్: మండల పరిధిలోని యానంబైల్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం రూరల్ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో కంపాక్స్ బాక్సులను వితరణగా అందజేశారు. రూరల్ ఏఎస్సై సుధాకర్, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'చలోఢిల్లీ'ని జయప్రదం చేయండి

జూలూరుపాడు: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలను నిరసిస్తూ ఈ నెల 5న జరిగే చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వి.చందర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం వినోభానగర్‌లో జరిగిన డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే మహాధర్నాకు డీవైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షుడు బోడా అభిమిత్ర, మోతీలాల్, మల్లయ్య, పాల్గొన్నారు.

12 రకాల సరుకులు సరఫరా చేయాలి

ఇల్లెందు: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ షాపులతో పేద మధ్య తరగతి ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందజేయాలని ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రజాపంథా జిల్లా నాయకులు బుర్రా వెంకన్న, రేసు బోసులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏదైనా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉన్న పథకాలను మార్పు చేసి మెరుగ్గా అమలు చేయాల్సి ఉన్నా అందుకు భిన్నంగా ఆ పథకానికి ఎత్తివేయటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, బండి వెంకటమ్మ, కె.వీరన్న, రంజాన్, వేముల గురునాథం, యాకుబ్‌షావలీ పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ పోస్టులకు రాత పరీక్ష

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 5 ఫార్మసిస్ట్ టీ అండ్ ఎస్ గ్రేడ్ డీ పోస్టులకు ఆదివారం సింగరేణి మహిళా కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించి ఐదు పోస్టులకు అర్హులైన 86 మందికి హాల్‌టికెట్లు పంపిణీ చేయగా, 81 మంది పరీక్షకు హాజరయ్యారని సింగరేణి రిక్రూట్‌మెంట్ సెల్ జీఎం కట్టా బసవయ్య తెలిపారు. జీఎంవిజిలెన్స్ పిచ్చయ్య శాస్త్రీ, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శారద, డీజీఎం పర్సనల్ వేణుగోపాల్, డిప్యూటీ మేనేజర్ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, సీనియర్ పీఓ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

కన్నీరే మిగిలింది..

అకాల వర్షంతో అపార పంట నష్టం

- మండలంలో మొక్కజొన్న రైతుల ఆవేదన
- చేతికి వచ్చిన పంట దెబ్బతినడంతో అప్పులు తీర్చలేని వైనం


సాయిరాంతండాలో నేలవాలిన మొక్కజొన్న


కరివారిగూడెంలో నేలవాలిన మొక్కజొన్న చేను వద్ద రైతు

జూలూరుపాడు: మండలంలో రెండు రోజులు గాలి, వాన బీభత్సాన్ని సృష్టించింది. ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో అకాల వర్షంతో చేతికి వచ్చిన మొక్కజొన్న, పచ్చజొన్న, పత్తి నేలకొరిగాయి. పలు గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసిపోగా, కూరగాయలు దెబ్బతిన్నాయి. అదేవిధంగా మామిడి కాయలు రాలిపడ్డాయి. దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. మండలంలో ప్రధానంగా యాసంగిలో సాగైన మొక్కజొన్న పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షం కారణంగా నష్టం జరగడంతో రైతులకు కంట కన్నీరు మిగిల్చింది. వేలాది రూపాయాల పెట్టుబడి పెట్టి సాగు చేసిన మొక్కజొన్న పంట అకాల వర్షంతో నేలకొరగడంతో రైతన్నలు దిక్కుతోచక ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 80–100 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. మండలంలోని కరివారిగూడెం, సాయిరాంతండా, కాకర్ల, జూలూరుపాడు, వినోభానగర్, వెంగన్నపాలెం, దండుమిట్టతండా, తదితర గ్రామాల్లో మొక్కజొన్న నేలవాలింది. ఇక కాకర్ల, జూలూరుపాడుల్లో పత్తి సైతం దెబ్బతినగా.. పలు గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు రాలిపడ్డాయి. ఇంకా చెరువు, కల్లాల్లో ఆరబోసిన మిరప పంట తడిసిపోయింది. ప్రకృతి ప్రకోపానికి రైతులు విలవిలలాడుతున్నారు. ప్రభుత్వం స్పందించి అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

చేతికి వచ్చిన పంట నేలపాలైంది



చేతికి వచ్చిన మొక్కజొన్న పంట గాలి, వానకు నేలపాలైంది. 2 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట దెబ్బతిన్నది. సుమారు రూ 80 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే మరో రెండు వారాల్లో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షంతో నష్టం జరిగింది. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పంటకు పరిహారం అందించి న్యాయం చేయాలి.

– రామావత్ నరసింహారావు, రైతు, కరివారిగూడెం

కల్లంలో మిర్చి తడిసిపోయింది



కల్లంలో ఆరబెట్టిన మిర్చి తడిసిపోయింది. అకస్మాత్తుగా గాలి, దుమారంతోపాటు వాన కురవడంతో మిరప కాయాలు రాసి పోసే అవకాశం లేకుండా పోయంది. 4 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట నేలవాలింది. మిర్చి, మొక్కజొన్న పంటల పెట్టుబడి ఏలా తీరుతుందో అర్థం కావడం లేదు. నష్టం పోయిన పంటలకు పరిహారం అందించాలి.

– గుగులోత్ మాధవి, రైతు, కరివారిగూడెం

పత్తి, మొక్కజొన్న పోయినట్లే..



అకాల వర్షంతో యాసంగి పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. రెండెకరాల్లో పత్తి, 1.5 ఎకరాల్లోని మొక్కజొన్న నేలకొరిగాయి. పత్తి పిండె, కాయ దశలో ఉన్న సమయంలో చెట్లు పడ్డాయి. మరో వారం రోజుల్లో చేతికొచ్చే మొక్కజొన్న నేలకొరిగింది. పంటల పెట్టుబడికి చేసిన అప్పులు ఎలా తీర్చాలి. నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి.

– కంపసాటి చిన్న కృష్ణయ్య, రైతు, కాకర్ల

పంటలు సర్వేచేసి రైతులను ఆదుకోవాలి


పంటలను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

పాల్వంచరూరల్: ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో రైతుల పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాలశ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలో ఆదివారం ఆయన నాగారం, సంగం, నారాయణరావుపేట గ్రామాల్లో పర్యటించి వర్షాల వలన దెబ్బతిన్న మిర్చి,వరి పంటలను పరిశీలించారు. అనంతరం మండలపరిధిలోని పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ ఎస్వీఆర్‌కె.ఆచార్యులు, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, రైతులు సత్యనారాయణ, దంతలబోరు రాజు, రామారావు, భగవాన్, శ్రీను, వెంకన్న, వీరయ్యలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

టేకులపల్లి: గతంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్షతో గెలిచి పార్టీ మనోభావాలను దెబ్బతీసి, స్వప్రయోజనాల కోసం టీఆర్ఎస్‌లో చేరినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లలేదని రోజు రోజుకు ఇల్లెందు నియోజకవర్గంలో పార్టీ మరింత పుంజుకుంటున్నదని టీపీసీసీ సభ్యుడు చీమల వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణోతు సాములు నాయక్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 29 మందితో టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ సర్పంచ్ వీసం శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులుగా వీసం ప్రసాద్, నూనావత్ భద్రు, రమేష్, సమ్మయ్య, దేవ్‌రాజ్, బన్సిలాల్, సమ్మయ్య, రామకృష్ణ, లవ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా చింత కల్యాణ్, హత్తీరాం, అంజయ్య, బాలాజీ, వెంకటేశ్వర్లు, నరసింహారావు, రవీందర్‌సింగ్, బాలు, కిషన్, కార్యదర్శులుగా రమేష్, భాస్కర్, సుక్యా, అనిల్, బుచ్చయ్య, బాణోతు రెడ్డి, రామనాథం, నాగరాజు, రమేష్, ఆఫీస్ ఇన్ చార్జ్‌గా భూక్య ధర్మాలను నియమించినట్లు ప్రకటించారు. మండలాధ్యక్షుడు భూక్య దేవా నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాసమల్ల నర్సయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఆకారపు స్వప్న, కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భూక్య చంద్రకళ, రెడ్యానాయక్, బుర్రశంకర్, దంతోజు నవీన్, పూజారి వెంకట్ తదితరుల పాల్గొన్నారు.

సింగరేణి మ్యాగ్జిన్ స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న జీఎం రమేష్

సింగరేణి(కొత్తగూడెం): ఎస్ఆర్‌టీ కాలనీ, వనమా నగర్, మాయబజార్ కుటుంబీకులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా త్వరలో ఇవ్వనున్న సింగరేణి మ్యాగ్జిన్ స్థలాన్ని ఆదివారం కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... గతంలో సింగరేణి సంస్థ ప్రభుత్వానికి ఇచ్చిన స్థలాన్ని వెనక్కి తీసుకున్న స్థలాన్ని కలెక్టర్ సూచన మేరకు ప్రభావిత ప్రాంత వారికి ఇవ్వనున్న నేపథ్యంలో స్థలాన్ని లెవల్ చేయాలన్నారు. ఈలోగా ప్రభుత్వం నుండి జీఓ వస్తే, వివిధ కాలనీ వారికి, జర్నలిస్ట్‌లకు ప్లాటింగ్ చేసి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయనున్నామన్నారు. అధికారులు శ్రీరమేష్, తావురియా, రమణారెడ్డి, బి.సూర్యనారాయణ, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం


కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం బూడిదగడ్డ ఏరియాలోని శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమంలో జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరాజు వెంకటపతి రాజు ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరై కేక్ కట్ చేసి ఫొటోగ్రాఫర్స్‌కి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల రాజేష్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు ఆడిచర్ల గణేష్ కోశాధికారి సుశీల్, గడ్డం ప్రభాకర్, ప్రవీణ్, సందీప్, శ్రీనివాస్, దేవి, శ్రీను, రజనీకాంత్, లక్ష్మణ్, శ్రీనాథ్, హైమద్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

జూలూరుపాడు: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని టీపీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పడమటనర్సాపురం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. నాయకులు నున్నా కృష్ణయ్య, బానోత్ నవీన్ రాథోడ్, కొలిపాక శ్రీనివాసరావు, బాదావత్ సామ్యా నాయక్, హెచ్ఎం సుభద్ర పాల్గొన్నారు.

పంటనష్టం పరిశీలన

ఇల్లెందురూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశం మేరకు క్షేత్ర పరిశీలనను ఆదివారం చేపట్టారు. మండలంలోని గ్రామాలలో పర్యటించిన వ్యవసాయశాఖ ఏఈఓలు గ్రామాల వారీగా పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతుల వారీగా వివరాలు నమోదు చేసుకున్నారు. సర్పంచ్‌లు బానోత్ సంతు, మోకాళ్ల కృష్ణ, వాంకుడోత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీలను ఆదుకోవాలి

పాల్వంచ: ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న ఎస్సీ కులాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలు గిరిజనేతరులు కానే కాదు అనే కరపత్రాన్ని ఆదివారం స్థానిక పాత పాల్వంచలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈనెల 24న చలో కలెక్టరేట్ నిరసన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రజిని, అంబేద్కర్, వాసాల నాగమణి, మునీలా, కొంపటి నాగరాజు, కంది రాములు, యాకోబు ఉన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

మట్టల ఆదివారాన్ని క్రైస్తవులు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈత, ఖర్జూర మట్టలతో ఊరేగింపుగా వచ్చి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

– సాక్షినెట్‌వర్క్


ఇల్లెందు: ఊరేగింపులో క్రైస్తవులు


జూలూరుపాడులో..


పాల్వంచ: ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు..


ఇల్లెందురూరల్: కొమరారంలో ప్రదర్శన నిర్వహిస్తున్న క్రైస్తవులు


టేకులపల్లి: సులానగర్‌లో..

కార్యకర్తలే పార్టీకి కొండంత అండ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

చుంచుపల్లి: కార్యకర్తలు లేనిదిపార్టీయే లేదని, వారే పార్టీ అభివృద్ధికి కొండంత అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం రుద్రంపూర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ట పరచడంలో కార్యకర్తల శ్రమ ఎంతగానో ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు తనని వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్నారన్నారు. భవిష్యత్తులో కూడా కార్యకర్తలు, నాయకులను నిర్లక్ష్యం చేయనన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ బాదావత్ శాంతి, మండల పార్టీ అధ్యక్షుడు ఉమర్, నాయకులు కాసుల వెంకట్, రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాషా,మైనార్టీ అధ్యక్షుడు హైమద్, తొగరు రాజశేఖర్, దిడ్డి రామన్ పాల్గొన్నారు.

పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యం


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందురూరల్: పల్లెల సమగ్రాభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యమని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మండలంలోని చల్లసముద్రం ఉమ్మడి గ్రామపంచాయతీలు, మామిడిగుండాల గ్రామపంచాయతీ పరిధిలో డీఎంఎఫ్ పథకంలో భాగంగా పది సీసీ రోడ్లకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడ్డాకే పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. పల్లెల్లో అంతర్గత రహదారులను మెరుగుపర్చడంలో భాగంగా డీఎంఎఫ్‌టీ, ఎస్ఆర్ఈజీఎస్ పథకాల్లో భాగంగా రూ.7 కోట్ల నిధులు మంజూరు చేయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవి, వైఎస్ఎంపీపీ ప్రమోద్ కుమార్, సర్పంచ్‌లు కుంజ కృష్ణ, అలెం కౌసల్య, మాడెసునిత, నూనావత్ తిరుపతి, ఎంపీటీసీ పూనెం లింగమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు గాజీ, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ బండారు శ్రీనివాస్, నాయకులు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, బండారు వెంకన్న, గిన్నారపు రాజేష్, నీలం రాజశేఖర్, నారాయణ, రాంమ్మూర్తి, సలీం, ఈసం కృష్ణ, పాపాలాల్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం


మొక్కజొన్నలను పరిశీలిస్తున్న రాములునాయక్

జూలూరుపాడు: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాల్లో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటించి, అకాల వర్షాలతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు నష్టపరిహారాన్ని చెల్లిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏడీఏ టి.కరుణశ్రీ, ఏఓ రఘుదీపిక, ఎంపీపీ లావుడ్యా సోనీ, వెంగన్నపాలెం, గుండెపుడి, భోజ్యాతండా సర్పంచ్‌లు గలిగె సావిత్రి, బానోత్ నరసింహారావు, లావుడ్యా కిషన్ లాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ కుమార్, జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, నున్నా రంగారావు, దుద్దుకూరి కృష్ణప్రసాద్, దొండపాటి శ్రీనివాసరావు, గాదె కృష్ణయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపద కార్పొరేట్ సంస్థలకు..

జూలూరుపాడు: దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం జూలూరుపాడులో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 14 నుంచి ప్రారంభమయ్యే సీపీఐ ప్రజాచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.నాగుల్‌మీరా, గార్లపాటి వీరభద్రం, ఎస్కే చాంద్‌పాషా, యల్లంకి మధు, చింతా స్వరాజ్‌రావు, యాసా రోశయ్య, వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, వల్లమల్ల సామేలు, పగడాల అఖిల్, చిమట ముత్తయ్య పాల్గొన్నారు.

సుజాతనగర్: ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడగా మండల కార్యదర్శి భూక్యా దస్రు, నాయకులు హనుమంతరావు, రాములు, పాపారావు, భాస్కర్ ఉన్నారు.

సర్వాయి పాపన్న వర్ధంతి

చుంచుపల్లి: బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా పాపన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడగా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఓబీసీ జిల్లా కో–ఆర్డినేటర్ కెవి.రంగా కిరణ్, నరేంద్రబాబు, మాధవ్, రాయుడు నాగేశ్వరరావు, పైడిపాటి రవీందర్, రాజమౌళి, కేశవ్, రవి గౌడ్, జల్లారపు శ్రీనివాస్, చింతలచెరువు శ్రీను, జోగు ప్రదీప్, మాచర్ల ప్రవీణ్ గౌడ్, నిర్మలాదేవి, రమాదేవి, వరలక్ష్మి, సుజాత, వెంకటేశ్వర్లు, వినీల్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలాలు సాధించే వరకూ ఉద్యమిద్దాం

ఇల్లెందురూరల్: కొమరారం, బోడు నూతన మండలాలు, ఇల్లెందు రెవెన్యూ డివిజన్ సాధించుకునే వరకు సమష్టిగా ఉద్యమిద్దామని పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి మంగ పిలుపునిచ్చారు. నూతన మండలాలు, రెవెన్యూ డివిజన్ సాధన లక్ష్యంగా మండలంలోని కొమరారం గ్రామంలో మహిళలకు నాలుగు మండలాల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో రామకృష్ణాపురం జట్టు విజేతగా, కొమరారం జట్టు రెండో స్థానంలో నిలిచాయి. విజేతలకు మంగ, అరుణోదయ రాష్ట్ర నాయకుడు కోడి శ్రీరాములు బహుమతులను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు బానోత్ సంతు, కృష్ణ, వాంకుడోత్ సరోజిని, నాయకులు మోతీలాల్, కృష్ణ, మాలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ చేయాలి

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అవినీతి –అక్రమాలపై విచారణ చేపట్టాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్‌కు, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం 23వ, వార్డ్ కూలీలైన్‌లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గడిచిన మూడేళ్ల నుంచి మున్సిపాలిటీ పాలకవర్గ కౌన్సిల్ సమావేశాల్లో వివిధ కార్యక్రమాలకు కోట్లాది రుపాయల కేటాయింపులో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. జానయ్య, బుచ్చిరాములు, కే. రవీందర్, గడ్డం రాజయ్య, ఖాదర్ పాల్గొన్నారు.

'వేతన సవరణపై దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం'

సింగరేణి(కొత్తగూడెం): జేబీసీసీఐ 11వ వేతన సవరణపై దుష్ప్రచారాన్ని బీఎంఎస్ తీవ్రంగా ఖండిస్తుందనిసంఘం జాతీయ నాయకులు పి మాదవ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేతన సవరణ మినిమం గ్యారెంటీ బెనిపిట్ 19 శాతంపై మాత్రమే ఎంఓయూ జరిగిందని, కానీ అలవెన్స్ పై ప్రీజ్‌ను కొనసాగించటానికి ఒప్పుకున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది సరైందికాదన్నారు. బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నేతృత్వంలో సమావేశాలు త్వరలో జరుగుతాయని, మెరుగైన వేతన ఒప్పందం ఇప్పించటమే బీఎంఎస్ లక్ష్యమన్నారు. జేబీసీసీఐ 9వ, సమావేశం ఆలస్యానికి కారణం ఐఎన్‌టీయూసీ వర్గపోరే ప్రధాన కారణమన్నారు.

నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లుగా తీసుకోవాలి

పాల్వంచ: కేటీపీఎస్ 6వ దశ కార్మికులను 7వ దశలో ఆర్టిజన్లుగా తీసుకోవాలని నిర్మాణ కార్మికుల జేఏసీ అధ్యక్షుడు వన్నాపురం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులకు కాకుండా అనేక మంది అనర్హులు ఆర్టిజన్లుగా చేశారన్నారు. ప్రవీణ్, లాలు నాయక్, నాగభూషణం, సేతూ రాములు, శ్రీను, వెంకటేశ్వర్లు, శ్రీను, సీతారాం రెడ్డి లాలు నాయక్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

పాల్వంచ: పట్టణంలోని శ్రీనివాస కాలనీ వద్ద గల శ్రీనివాస గిరి(గుట్ట) శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా 16 రోజుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు తోలేటి నగేశ్ కుమార్ శర్మ, ఆరుట్ల ఫణి రాజాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ఊకె భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, కందుకూరు రాము, ధర్మపురి రాము, కందమల్ల వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, మహేందర్, కృష్ణ మేదరమెట్ల శ్రీనివాస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.